రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఈవీఎం స్ట్రాంగ్‌రూంను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ బుధవారం పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద పూర్తి బద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ పరి శీలించారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సిబ్బందికి ఆదేశించారు. రిజిస్ట ర్‌లను తనిఖీ చేసి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ లింగానాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దారు లక్ష్మినారాయణ, ఎన్నికల విభాగం అధికారులు నేహా మత్ అలీ ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్

ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాలకు స్థల పరిశీలన

షాద్‌నగర్, డిసెంబరు 04 (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల భవన నిర్మాణాల కోసం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి పవన్ కుమార్ రెడ్డి రూ.51 వేల విరాళం ప్రకటించారు. కేశంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, రతన్ ప్రింటర్స్ అధినేత పవన్ కుమార్ రెడ్డి బుధవారం ఎమ్మెల్యేను కలుసుకొని విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, నేతలు చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, అగ్గనూరు బస్వం, రఘు నాయక్, తిరుమలయ్య, శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు చెక్కును అందజేస్తున్న పవన్ కుమార్



ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ రఘునాధస్వామి, పాల్గొన్న పిసిసి, టిపిసిసి, డిసిసి నాయకులు, మాజీ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభం

శామీర్‌పేట, డిసెంబరు 4, ప్రభాతవార్త

తుర్కపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాధస్వామి ప్రారంభించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామ పూర్వ పంచాయతీ భవనంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయనతో పాటు ఉమ్మడి రాష్ట్ర పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గకాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మాజీ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డిలు కలిసి ప్రారంభించటం జరిగింది. శామీర్‌పేటలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఇటీవలనే సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి హాస్పిటల్‌గా) ఏర్పాటు కావటంతో శామీర్‌పేటలో ఉన్న పిహెచ్‌సి హాస్పిటల్‌ను తుర్కపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం మంజూరు ఇవ్వటంతో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్లు వై.నాగేశ్వర్‌గౌడ్, తుంకి బిక్షపతి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు, జిల్లా వైద్య సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, మాజీ సర్పంచులు రవీందర్‌రెడ్డి, బి.జ్యోతిసత్యనారాయణ, ఎన్.కృష్ణ, మరి కొందరు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు డి.ఉపేంద్రిక, వాసు, కాంగ్రెస్ నాయకులు ఊరడి వెంకటేశ, యు.చంద్రారెడ్డి, రాజనర్సింహ్మా, కె.కృష్ణారెడ్డి, ఎం.మల్లేశ్, డి.వెంకటేశ, బి.జగన్నాథం, పి.జైపాల్‌రెడ్డి, గడ్డం రమేశ్, తుంకి రమేశ్, వెంకట్‌రాంరెడ్డి, శశిధర్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలి: కలెక్టర్

పరిగి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే పూర్తి కావడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. సమగ్ర కుటుంబ వివరాలను డేటా ఎంట్రీ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. పరిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కొనసాగుతున్న డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని ఎంట్రీ చేశారు, ఇంకా ఎన్ని ఉన్నాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీని రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ఎంపిడిఓ ఖరీం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ఉత్సవాలు

-విద్యార్థులతో అనంతగిరి అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ చేసిన డీఎఫ్ఓ

ప్రజాపాలన కార్యక్రమంలో విద్యార్థులతో జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్

వికారాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: తెలంగాణ ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులతో అటవీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయం నుంచి అనంతగిరి అడవిలోకి విద్యార్థులతో నేచర్ వాక్ నిర్వహించారు. అటవీ ప్రాంతంలో అధికారులు విద్యార్థులకు రకరకాల చెట్లను చూపిస్తూ వాటి వల్ల ఉండే ఉపయోగాలు, చెట్ల పెంపకం, చెట్లు లేకపోవడం వల్ల జరిగే నష్టాలు, అడవుల సంరక్షణ, చెట్లు పెంచే విధానాలు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. విద్యార్థులతో అటవీ శాఖ అధికారులు ముఖాముఖి నిర్వహించి వాళ్ళు ఏం తెలుసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. దీనికి విద్యార్థులు ఎంతో చురుగ్గా సమాధానాలు ఇచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, అనంతగిరి అడవుల యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. చెట్ల పెంపకానికి, అడవుల సంరక్షణకు వివిధ సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అటవీ క్షేత్ర అధికారి కె.శ్యామ్ కుమార్, ధారూర్ అటవీ క్షేత్ర అధికారి బి.రాజేందర్, వివిధ పాఠశాల అధ్యాపకులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రైతువేదికల్లో భూ సంరక్షణపై అవగాహన

మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 4, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లాలోని రైతు వేధికలలో 5న గురువారం నేల (మృత్తిక) సంరక్షణపై రైతులకు అవగాహన సమావేశాలు జరుగనున్నట్లు మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ పేర్కొన్నారు. జిల్లాలోని రైతు వేధికలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రైతులకు నేల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని రైతులు పాల్గొనాలని ఆమె సూచించారు. మానవాళికి ఆహారం అందించే నేల సంరక్షణ భావితరాలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించే వ్యవసాయాన్ని చేసుకోవటానికి రైతు అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని జిల్లా అధికారి చంద్రకళ కోరారు.

సర్టిఫికెట్ల కోసం పాట్లు..ప్రజలకు తప్పని ఇక్కట్లు

మేడ్చల్ రెవెన్యూ ఆఫీసు చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణలు

తిరస్కరించి పక్కన పడేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త : ప్రజలకు అవసరమయ్యే కనీస సర్టిఫికెట్ల జారీకి ఇబ్బందులు ఉండొద్దని, అధికారుల చేతివాటం, పెత్తనం లేకుండా చేసేందుకు గాను ప్రభుత్వం మీ సేవ ద్వారా సర్టిఫికెట్ల జారీని తీసుకొచ్చింది. కాని ప్రజలకు ఏ మాత్రం ఇబ్బందులు తగ్గడం లేదు సరి కింది స్థాయి ఉద్యోగుల పని తీరుతో ప్రజలు నానా కష్టాలు పడక తప్పడం లేదు మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ సర్టిఫికెట్‌ల కోసం ప్రజలు రోజుల తరబడి తిరుగుతున్నారు. కులం, ఆధాయం, నివాస ధృవ పత్రాలతో పాటు విద్యార్థులకు అవసరమగు ఇతర సర్టిఫికెట్‌ల కోసం మీ సేవలో ధరఖాస్తు చేసుకున్నతర్వాత ఒక్కో సర్టిఫికెట్ జారీకి కాల వ్యవది ఉంటుంది. కాని ఇవేమి పట్టనట్లు కొన్ని సర్టిఫికెట్ల జారీకి నెలలు సమయం తీసుకుంటూ కాలం గడుపుతున్నారే తప్ప జారీ చేసేందుకు కింది స్థాయి ఉద్యోగులు, ముఖ్యంగా కంప్యూటర్ ఆపరేటర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరి ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ధారించే సర్టిఫికెట్లను జారీ చేయాల్సిన అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా తిరస్కరించి (రిజెక్ట్ చేసి) చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎందుకు రెజెక్ట్ చేస్తున్నారో కనీసం రిజెక్ట్ అయ్యిందనే సమచారం కూడ ఇవ్వకుండా మిన్నకుంటున్నారు. ధరఖాస్తు దారులు మాత్రం తమ సర్టిఫికెట్ కోసం ఎదురు చూస్తు కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా వారికి సరియైన జవాబు ఇవ్వకపోగా సామాన్య ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ధరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మీ సేవలో సర్టిఫికెట్ల కోసం ఆర్జీ పెట్టుకున్న తర్వాత ఆ సర్టిఫికెట్ల ధరఖాస్తు పత్రాలను మీ సేవ నిర్వహకులు నేరుగా వాటిని తహసీల్దార్ కార్యాలయానికి పంపుతున్నారు.

మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం

కాగా ఈ క్రమంలో వాటిని ముందుగా ఆయా గ్రామాలకు సంబందించిన రెవెన్యూ సిబ్బంది నిశితంగా పరిశీలించి రిపోర్టు అందించి వివిద స్థాయిలో పై అధికారులకు పంపించాల్సి ఉంటుంది, కాని వాటిని సక్రమంగా పరిశీలించక ముందే సంబందం లేని కారణాలతో కంప్యూటర్ ఆపరేటర్లు వాని రిజెక్ట్ చేసి పంపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది దళారులు సర్టిఫికెట్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు దండుకుంటున్నారన్న విమర్శలు పెరుగుతున్నాయి. ప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి అర్హులైన వారికి సత్వరమే సర్టిఫికెట్లు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు ఉంటే నేరుగా సంప్రదించండి... తహసీల్దార్

అర్హులైన వారు సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా కార్యాలయంలో తనను సంప్రదించాలని మేడ్చల్ తహసీల్దార్ శైలజ కోరారు. ధరఖాస్తు దారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయంపై వివరణ కోరగా తహశీల్దార్ స్పందిస్తూ ధరఖాస్తుల కోసం మధ్యవర్థులను సంప్రదించవద్దని, మీ సేవలో ధరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ సర్టిఫికెట్ రాకుంటే తనను సంప్రదించాలని తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్ యాట గీతనర్సింహ్మా

అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

ఆమనగల్లు, డిసెంబర్04, ప్రభాతవార్త: ఆమనగల్లు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. చైర్మన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డిలతోపాటు పాలక వర్గం సభ్యులు జల్లా రమేశ్, జంగయ్య, యాదయ్య, సంపత్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, అంజయ్య, ఎండీ అజీమ్, వెంకట్‌రెడ్డి, వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవిందర్, నరేశ్‌నాయక్, కండె పాండురంగయ్య చేత జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి మహ్మద్ రియాజ్ నూతన పాలకవర్గంతో ప్రమాణం చేయించారు. శ్రీలక్ష్మిగార్డేన్స్‌లో జరిగిన ప్రమాణ స్వీకర్ణోత్సవానికి రాష్ట్ర ఎక్సజ్, టూరిజం శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యూసీ మెంబర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, భట్టు కిషన్‌రెడ్డితోపాటు ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈమేరకు పట్టణంలోని జాతీయ రహదారిపై సందడి చేశారు. భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి ఆకట్టుకున్నారు. అనంతరం నూతన చైర్మన్ యాటగీత నర్సింహ్మా కార్యాలయంలో సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు.

సిసి రోడ్ల నిర్మాణ పనులకు నిధులు : కలెక్టర్

పెద్దేముల్, డిసెంబరు 4, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణపు పనులకు నిధులు మంజూరయ్యాయని, రెగ్యులర్‌గా నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా బుదవారం పెద్దేముల్ మండలంలోని గొట్లపల్లి, హన్మాపూర్, ఇందూరు, ఆత్కూర్, జయరాంతాండా, సిద్దనమడుగుతాండా, తట్టెపల్లి తదితర గ్రామాలలో సీసీ రొడ్డు పనులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయిలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు రుణమాఫి నేరవేర్చడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి పేదవాడికి ఇం దిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం గొట్లపల్లి సమీపంలో మాడల్‌స్కూల్, కళా శాలను కలెక్టర్, ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని త్వరలో పూర్తిచేస్తామని, మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పిఆర్ ఈఈ సత్యనా రాయణరెడ్డి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి,అంజ య్య, వైస్‌చైర్మెన్ ఎస్.నారాయ న్‌రెడ్డి, నాయకులు శోభారాణి, కొమ్ము గోపాల్‌రెడ్డి, కొండపు రంగోపాల్, రుద్రారం మహిపాల్ రెడ్డి, లొంక నర్సిములు, ఎల్లారెడ్డి ఉప్పరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రొడ్డు పనులకు శంఖుస్థాపన చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- మహిళా సంఘాలకు రూ. కోటి రుణాల చెక్కులు అందజేత

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళా సంఘాలకు కోటి రూపాయల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గంలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1.13 కోట్ల విలువగల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నవీన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్ పర్సన్ బర్ల మంగ, ఉప్పరగూడ పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కమీషనర్ రవీంద్రసాగర్, ఇబ్రహీంపట్నం, మంచాల ఎంపీడీవోలు వెంకటమ్మ, బాలశంకర్, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

హరే కృ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కొడంగల్, డిసెంబర్ 4ప్రభాతవార్త హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంభందిత అధికారులకు సూచించారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్టు నిర్వహణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధిని, విద్యార్ధులకు అల్పహారం అందించేందుకు చేస్తున్న ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల్లోని 312 పాఠశాలల్లో 27 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధిని, విద్యార్ధులకు అల్పాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, ఎంపిడిఓ ఉషశ్రీ సంభందిత అధికారులు ఉన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

షాద్‌నగర్‌లో పోలీసు నాకాబందీ

ఫామ్‌హౌజ్‌లపై ఆకస్మిక తనిఖీలు

కిరాణ షాపులు, ఇతర సముదాయాల్లో ముమ్మర తనిఖీలు

షాద్‌నగర్, డిసెంబరు 04 (ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు నాకాబంధీ నిర్వహిస్తున్నారు. పట్టణ ముఖ్య కూడలిలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. మరో బృందం పట్టణ పరిసరాల్లోని ఫామ్‌హాజ్‌లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. సినీనటుడు ప్రకాష్ రాజ్, కేకే కృష్ణ ఫామ్ హౌజ్‌లలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏసీపీ రంగస్వామి నేతృత్వంలో పట్టణ సీఐ విజయ్ కుమార్, నియోజకవర్గంలోని ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధి లోని పోలీసు సిబ్బంది భారీ ఎత్తున పట్టణంలో మోహరించారు. ఈ తనిఖీల్లో ఐదు మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, 80 మంది పోలీస్ కానిస్టేబుళ్లు ఈ తనిఖీల్లో పాల్గొన్నట్లు ఏసీపీ రంగ స్వామి తెలిపారు. పలుచోట్ల ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా కిరాణ షాపులు, ఇతర దుకాణ సముదాయాలలో కూడా తనిఖీలు చేపడుతున్నారు. బెల్టు షాపులు, గుట్కా, ఇతర నిషిద్ధ వస్తువుల కోసం గాలిస్తున్నారు.

ఎమ్మెల్యే ఏడాది పాలనలో ప్రగతి వెలుగులు



కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపనకు సీఎం రేవంత్, ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, డిసెంబరు 4 (ప్రభాతవార్త) : ఐదేళ్ల పాలన కోసం బాధ్యతలు తీసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏడాది కాలంలో తనదైన ముద్ర వేశారు. భిన్న రంగాలపై సమూలంగా చర్చించి అవసరమైన నిధులకు ప్రతిపాదనలు రూపొందించి చాలా వరకు సాధించారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి చాలా పనులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ మంజూరైన నిధుల ద్వారా త్వరలో పనులు పట్టాలెక్కడం, ప్రగతి కాంతులు వెల్లివిరియడం జరుగుతుందనడంలో సందేహం లేదు. ఒక్కసారి ఏడాది కాలంలో ఎమ్మెల్యే తీసుకువచ్చిన నిధులు, భవిష్యత్తులో జరగనున్న పనుల గురించి వివరంగా చెప్పుకుంటే 24/7 తరహాలో అసెంబ్లీలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏడాది కాలంలోనే 733.67 కోట్ల నిధులతో పనులను ప్రగతిలో పెట్టడం విశేషంగా చెప్పవచ్చు. షాద్‌నగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే హోదాలో శంకర్ ఇప్పటి వరకు మంజూరు చేయిం చిన నిధులు రూ.457.97 కోట్లు కాగా పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు రూ.205.2 కోట్లు, గత ప్రభుత్వం వదిలేసిన రూ.70.5 కోట్ల పనులను ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక దృష్టితో ప్రారంభం అయ్యేలా చేశారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఒక్క ఏడాదిలోనే అత్యధిక సార్లు ఆయనను స్వయంగా కలిసిన దాఖలాలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు ప్రస్తావనలో మొదటి దశలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియోజకవర్గంలోని కొందుర్గులో రూ.150 కోట్లతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించారంటే వారి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని అర్థం చేసుకోవచ్చు. పైగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా నియోజకవర్గ అభివృద్ధిలో తన సహకారం శంకర్‌కు ఉంటుందని బహిరంగ సభలో వెల్లడించడం విశేషం.

ఎమ్మెల్యే శంకర్ ఏడాది పాలనపై ప్రభాతవార్త ఫోకస్ అంశాలు ఇవే..

ఎమ్మెల్యేగా అధికారంలోకి వస్తూనే పాత జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టి వాహనదారుల ఇబ్బందులు నివారించిన ఎమ్మెల్యే చాలా సమస్యలకు తన సొంత నిధులు కేటాయించి పరిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ఏకంగా విరాళాల సేకరణతో రూ.10 కోట్ల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ప్రస్తుతం శాఖల వారీగా గత ఏడాది కాలంలో మంజూరైన నిధులను ఒకసారి పరిశీలిస్తేఎస్‌డిఎఫ్ ద్వారా రూ.9.50 కోట్లు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.8.17 కోట్లు, షాద్‌నగర్ మినీ స్టేడియం అభివృద్ధి నిమిత్తం రూ.2.75 కోట్లు, కొత్తూరు పురపాలక సంఘం అభివృద్ధికి రూ.50 లక్షలు, ఆర్‌వోబీపై జంక్షన్‌కు రూ.184 కోట్లు, డబుల్ బెడ్‌రూంల విషయంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు రూ.2.50 కోట్లు, సీఆర్ఆర్ గ్రాండ్స్ ద్వారా రహదారుల కోసం మంజూరైన మొత్తం రూ.20 కోట్లు, షాద్‌నగర్ పురపాలక సంఘం అభివృద్ధి నిమిత్తం రూ.27.70 కోట్లు, కొత్తూరు పురపాలికకు అదనంగా రూ.3.35 కోట్లు, కొందుర్గులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనుల నిమిత్తం రూ.150 కోట్లు, షాద్‌నగర్ పురపాలికకు అదనంగా రూ.50 కోట్లు, రహదారుల నిమిత్తం అదనంగా రూ.87 కోట్లు, ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్ నిర్మాణం కోసంరూ.9.20 కోట్లు, ఆర్‌అండ్‌బీ సబ్ సబ్ డివిజన్ భవనం కోసం మూడు కోట్లు, ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా రహదారుల మంజూరు నిమిత్తం రూ.56 కోట్లు, మొత్తం కలిపి రూ.205.2 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరు చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులను పూర్తిచేసే దిశగా మరో రూ.70.5 కోట్లు మంజూరు చేశారు. వీటి ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రోడ్లు, షాద్‌నగర్ జంక్షన్ నుండి అన్నారం చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు.

- **షాద్‌నగర్ నియోజకవర్గానికి నిధులు రూ.457.97 కోట్లు**
- **పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు రూ.205.2 కోట్లు**
- **గత ప్రభుత్వం వదిలేసిన రూ.70.5 కోట్ల పనులు ప్రారంభం**
- **నియోజకవర్గంలో మొత్తం రూ.733.67 కోట్ల పనులు**

ఎమ్మెల్యే శంకర్ ఏడాది పాలనపై 'ప్రభాతవార్త ఫోకస్'



మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శీతల గిడ్డంగుల ఏర్పాటుకు హామీ ఇస్తున్న దృశ్యం

కార్మిక నేతలకు స్వాగతం పలికిన ఎఐటియుసి

అంతర్జాతీయ కార్మిక నేతలకు ఆహ్వానం పలుకుతున్న ఎఐటియుసి నేతలు

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో 'అంతర్జాతీయ కార్మికోద్యమ చరిత్ర–నేటి పరిస్థితులు' అనే అంశంపై జరిగే సదస్సులో ముఖ్యఅతిధులుగా పాల్గొనేందుకు రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షుడు జార్జియోస్ మావ్రికోస్, డిప్యూటి జనరల్ సెక్రటరీ స్వదేశ్ దేవరాయ్‌లకు ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆహ్వానం పలికింది. బుధవారం ఎయిర్‌పోర్టులో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసఫ్, ఎస్.బాల్ రాజ్, ఉపాధ్యక్షురాలు ప్రేమ్‌పావని, జాతీయ నాయకురాలు బి.వి.విజయలక్ష్మి వారికి స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువలతో సత్కరించారు.

దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్‌పల్లి చిన్నతోకట్ట గడి మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబరు 4 ప్రభాతవార్త: దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు చిన్నతోకట్టలోని శ్రీ గడి మైసమ్మ రేణుక ఎల్లమ్మ ఆలయం పునప్రతిష్ట మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కన్నుల పండువగా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేతలు సామల రాఘవరెడ్డి, ముప్పిడి మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు కొండల్ యాదవ్, ముఖేశ్ యాదవ్, జయకుమార్, జాజుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ హిందువులకు రక్షణ కల్పించాలి : కొంతం దీపిక

ట్యాంక్ బండ్‌కు తరలివెళ్లిన మోండా కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, డిసెంబరు 4 ప్రభాతవార్త: బంగ్లాదేశ్ హిందువుల రక్షణకై హిందు ఐక్యవేదిక, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా పార్కు వద్ద ఆర్.ఎస్.ఎస్, విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దల్ సంయుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఊరేగింపుగా తరలివెళ్లి సంఘీ భావం తెలిపారు.

రైల్వేలో ప్రశాంతంగా ప్రారంభమైన గుర్తింపు ఎన్నికలు

కంటోన్మెంట్, డిసెంబరు 4 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే గుర్తింపు ఎన్నికలు బుధవారం ప్రారంభమయ్యావి. ఈ ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్, ఎస్.సి.ఆర్. ఎంప్లాయిస్ సంఘ్, రేల్ మజ్దూర్ యూనియన్, ఇండియన్ రైల్ మజ్దూర్, దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ వంటి ఐదు యూనియన్లు పోటీలో ఉన్నాయి. ఈ ఎన్నికలు ఈ నెల 6వ తేదీ వరకు కొనసాగుతాయి. ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 12వ తేదీన జరుగుతాయని డిప్యూటీ ఛీఫ్ పర్సనల్ ఆఫీసర్ బాలమురళీ తెలిపారు. సికింద్రాబాద్ రైల్ నిలయం, సంచాలన్ భవన్, హైదరాబాద్ భవన్, లేఖ భవన్‌ల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సిపి. ఓ.ఐ.ఆర్.తెలిపారు.

అవినీతి, అక్రమాలు అరికట్టడం యువత ద్వారానే సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రస్తుతం సమాజంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, వీటిని అరికట్టడానికి మార్పు అవసరమని, మార్పు అనేది నేటి యువతరం ద్వారానే సాధ్యమవుతుందని దీనిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ యువ శక్తి పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది పి.రామ్మోహన్‌రెడ్డి చెప్పారు. రాబోయే స్థానిక సంస్థలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చి గెలిపించుకుంటామన్నారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు రాజమల్లయ్య, నరేందర్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు కుటుంబ పాలనను ప్రోత్సహిస్తున్నాయని, అవినీతి, అక్రమాలు, బంధుప్రీతి, లంచగొండి తనం పెరిగిపోతున్నాయని ఆరోపించారు. వీటిని నామరూపాలు లేకుండా చేయడం యువత ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. తమ పార్టీ ద్వారా యువత రాజ్యాధికారం చేపట్టి వీటిని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. తమ పార్టీ మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తుందని, వ్యవసాయానికి పెద్దపీత వేస్తామని, ఉచితంగా విద్యా, వైద్యం అందిస్తామని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని, స్థానికులకే ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

బైకుల దొంగ అరెస్టు..వాహనాల స్వాధీనం

ఎల్‌బినగర్, డిసెంబరు 4 ప్రభాతవార్త: బైకులు కార్లు దింగతనం చేసే ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ యస్.గురుస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గోల్కొండ కోట పక్కన ఉండే సయ్యద్ సాహిల్ (24) డ్రైవర్‌గా పనిచేస్తూ సులువుగా డబ్బులు సంపాదించడం కోసం దింగతనాలకు పాల్పడుతు న్నాడు. పార్కింగ్ చేసిన వాహనాల లక్ష్యంగా చేసుకొని వాటిని దింగిలించి విక్రయిస్తున్నాడు. బుధవారం అతన్ని పట్టుకొని ఒక యమహా బైక్ నెం. టీఎస్ 07 జేహెచ్ 0502, ఒక స్ప్లెండర్ బైక్ ఏపీ 29 బిఎన్ 4575, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ టీఎస్ 15 ఈవై 4214, ఒక టాటా నెక్సన్ కారు టీఎస్ 08 జిఎస్ 1502 మూడు ద్విచక్ర వాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. సాహిల్ గతంలో కూడా హైద రాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 10 పోలీస్‌స్టేషన్‌లలో వివిధ నేరాల కింద పోలీసులకు పట్టుబడి జైలుకి వెళ్ళాడు. పలు నేరాల కింద పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చిన సాహెల్ అతని బుద్ధి మాత్రం మార్చుకో లేదన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

-డిప్యూటీ సీఎంకు ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి వినతి



డిప్యూటీ సిఎం బట్టివిక్రమార్కతో సంజీవరెడ్డి, మొగుళ్ల రాజిరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు జి. సంజీవ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ అధ్యక్షులు, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్ర శేఖర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సి. హెచ్. సురేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీ కె. రామ రాజు తదితరులు హైదరాబాద్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను కలసి వినతి పత్రం అందజేశారు. వేతనాలు పెంచడం, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్దీకరణ, హెల్త్ కార్డు లు, ప్రమోషన్ చానల్ లేనటువంటి (క్యూ.ఏ.టి) జె.టీ. ఓ. అప్గ్రేడేషన్ ఏ. టీ. ఓ ప్రమోషన్లు వంటి ప్రధాన సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఐ.ఎన్.టి.యు.సి అనేక పోరాటాల ఫలితంగా గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసిందని గుర్తు చేసారు. త్వరలో జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ పోటీ చేస్తుందని, ఐ.ఎన్.టి.యు.సి విజయ బావుటా ఎగరవేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్పందిస్తూ జలమండలి కార్మికుల సమస్యలను వెంటనే సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

గుల్‌మోహర్‌పార్కు అసోసియేషన్‌కు ఎమ్మెల్యే గాంధీ అభినందనలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో గుల్‌మోహర్‌పార్క్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ఉత్తమ పార్కుగా అవార్డు పొందేందుకు కృషిచేసిన కాలనీ అసోసియేషన్ సభ్యుల కృషి ప్రశంసనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అభినందించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని గుల్‌మోహర్‌పార్క్ కాలనీలోని పార్కు ఇటీవలే జాతీయస్థాయిలో ఉత్తమ పార్కుగా ఎంపికవడంతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఖాసీంను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..నిరంతరం కష్టించి కాలనీ అభ్యున్నతికోసం పరిశ్రమించే సభ్యుల కృషికి తగిన ఫలితంగా నేడు గుల్‌మోహర్‌పార్క్ జాతీయ స్థాయిలో ఉత్తమ పార్కుగా ఎంపికవడం తమకే కాదు, తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. కాలనీలోపెండింగ్‌లో ఉన్న కొన్ని సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, సీసీరోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్

జాతీయ ఉత్తమపార్కు అవార్డు పొందిన గుల్‌మోహర్‌పార్కు అసోసియేషన్ అధ్యక్షుడు ఖాసీంను సత్కరిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

పనులు విషయంలో త్వరితగతిన పనులు పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుల్‌మోహర్‌పార్క్ పార్కు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ ఖాసీం,ప్రధాన కార్యదర్శి ఎస్. ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు పి.ప్రభాకరచారి, జాయింట్ శెక్రటరీ కే.వెంకటేశ్వర్లు, సభ్యులు విల్సన్, సత్యనారాయణ,కిరణ్,వెంకట్‌రెడ్డి,నర్సయ్య,కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

అమర గాయకుడు ఘంటసాల

చిక్కడపల్లి డిసెంబరు 4 (ప్రభాతవార్త)

జోశ్యుల మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల 102 జయంతి సందర్భంగా రాగాల సరాగాల పాసాల విలాసాల పేరుతో తెలుగు హిందీ సినీ సంగీత విభాగరి కార్యక్రమం బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు ప్రముఖ గాయని గరిమెళ్ళ సీత ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా వీఎస్ జనార్ధన మూర్తి హాజరై అద్భుతంగా గానం చేసిన గాయనీ గాయకులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు వడ్లకొండ వెంకట్రావు, రమా శంకర్, విజయలక్ష్మి, గాయనీపి అన్నపూర్ణ, సుధారాణి, రామ్ ద్రోణం రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయలీ గాయకులు సరస్వతి రాధిక అనురాధ గోవింద లక్ష్మి అరుణ వెంకటరమణ లక్ష్మీరత్నం, వారణాసి లలిత, లక్ష్మీ గోపాల్, ఝాన్సీ శోభా, సాయి సరయు, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన వాటర్ బోర్డు యూనియన్ నాయకులు

చిక్కడపల్లి డిసెంబర్ 4 (ప్రభాతవార్త)..

వాటర్ బోర్డులో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల పరిష్కరించాలనికోరుతూ కాంట్రాక్ట్, స్పోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. యాసియన్ అధ్యక్షుడు పి.నారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ ల నేతృత్వంలో యూనియన్ కార్మికులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో 21 ద్వారా సమస్యలను సాధించుకున్నామని, సాదించుకోవడం కోవడం జరిగిందని, తద్వారా కొంత మేరకు వేతనాలు పెంచుకోగలిగామని అన్నారు. వాటర్ బోర్డు అధికారుల తప్పిదం వల్ల జీవి. 60 /2021 అమలు ప్రక్రియ సందర్భంగా క్యాటగిరి2లో చేర్చాల్సిన కార్మికులను క్యాటగిరి1 లో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ప్రతినెలా కార్మికులకు 4000 రూపాయలు తక్కువ వేతనం వస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ కవితను వివరించారు. ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, కుమార్, జగన్, రమేశ్, వీరాస్వామి,రాములు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

ఉప్పల్, డిసెంబరు 4 ప్రభాతవార్త :

ఉప్పల్‌లో ఆర్టీసీ బస్సులలో చోరీలకు పాల్పడుతున్న ఒక మహిళతోపాటు, మరో వ్యక్తిని ఆర్టీసీ అధికారులు పట్టుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆర్టీసీ కంట్రోలర్ బిక్షపతి, కానిస్టేబుల్ కావ్య, చెంగిచెర్ల డిపో కండక్టర్ రాములు విధులు నిర్వహిస్తుండగా ఒక మహిళ సెల్‌ఫోన్ దొంగతనం చేస్తూ కనిపించింది. దీంతో వారు ఆ మహిళను పట్టుకునేందుకు ప్రయత్నించగా రాళ్లతో దాడి చేస్తూ పరారీ అయ్యేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. దీంతో కానిస్టేబుల్ కావ్య వెంబడించి మహిళను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సదరు మహిళ గతంలో గొలుసు దొంగతనం కేసులో ఉందని, ఆమెపై 17 కేసులు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఉప్పల్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ఘంటసాల జయంతి వేడుకలు

పురస్కాలను ప్రధాన చేస్తున్న వంశీ రామరాజు

చిక్కడపల్లి డిసెంబరు 4 (ప్రభాతవార్త).

.సెవెన్ హిల్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వంశీ ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షులు వంశీ రామరాజు ముఖ్య అతిథిగా,యువకళావాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ సభాధ్యక్షులుగా త్యాగరాయ గానసభ ప్రధాన మందిరంలో, ఘంటసాల జయంతి సందర్భంగా లబ్ధప్రతిష్టులైన వారిని ఘంటసాల పురస్కారాలతో సత్కరించారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ దివ్యంగ గాయనీ మణులు పద్మప్రియ, రుక్మిణీతో పాటు సంగీత విభావరిలో పాల్గొన్న గాయనీ గాయకులను , జూనియర్ శోభన్ బాబులా అలరించిన కళాకారుడిని, మయసభ దుర్యోధనుడిగా రంజింపజేసిన కళాకారుడిని సత్కరించడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ కళల్ని కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా జీ వీ ఆర్ కార్యదర్శి వీ వీ రాఘవరెడ్డి , సంఘసేవకులు వడ్లకొండ వెంకట్రావు, రామలింగేశ్వర రావు, కటకం భాస్కర్ గుప్తా,దంపనబోయిన శ్రీనివాస్, పంపన సత్యనారాయణ, మోటివేషనల్ స్పీకర్ రజినీరమా,జ్యోతిష్యులు హనుమంత రాయశర్మ పాల్గొనగా , సెవెన్ హిల్స్ అధ్యక్షులు వేంద్ర ఏడుకొండల రావు వందన సమర్పణ చేసారు.

నార్సింగిలో రోడ్డుపాలైన లక్షల లీటర్ల మంచినీరు

- పట్టించుకోని జల మండలి అధికారులు, సిబ్బంది

నార్సింగి, డిసెంబర్ 24 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో విలువైన లక్షలాది లీటర్ల మంచినీరు రోడ్డుపాలైంది. జలమండలి అధికా రులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోడ్డంతా ఏరులై పారింది. నాలుగు గంటల పాటు ఓవర్‌హెడ్ ట్యాంక్ నిండి మంచినీరు వృధాగా పారిందని స్థానికులు పేర్కొన్నారు. ఇంకా వేసవి రాలేదని, అప్పుడే వారానికి ఒకరోజు నీటిని వదులుతున్న అధికారులు ఇలా వృధాగా పోతున్నా పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యంకు నిదర్శనమని నార్సింగి మున్సిపల్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా నుంచి ముక్కుపిండి నల్లా బిల్లులు వసూలు చేసే జల మండలి అధికారులు సవ్యంగా నీరు ఇవ్వడం లేదని వాపోతున్నారు. గత నాలుగు రోజుల క్రితం మణికొండ మున్సిప ల్‌లోని అల్కాపూర్‌లో మంచినీటి పైప్‌లైన్ పగిలిపోయి విలువైన నీరు వృధాగా పోయిందని స్థానికులు వివరించారు. జల మండలి అధికారులు జవాబుదారిగా వ్యవహరించడం లేదని, ఫలితంగానే తరుచూ విలువైన మంచినీరు రోడ్లపై ఏరులై పారుతుందని విద్యావంతులు మండి పడుతు న్నారు. వెంటనే జల మండలి ఉన్నతాధికారులు స్పందించి మంచినీరు వృదా చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్.కె.మిశ్రోకు చాట్ల శ్రీరాములు ప్రతిభా పురస్కారం : డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని, చాట్ల శ్రీరాములు థియేటర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 1999 నుండి చాట్ల శ్రీరాములు జయంతి వేడుకలను నిర్విరామంగా నిర్వహిస్తూ నాటకరంగ విశిష్టులకు ప్రదానంచేసే ప్రతిభా పురస్కారం–2024ను ప్రఖ్యాత రంగస్థల, టీవి, చలనచిత్ర నటుడు, దర్శకుడు, రచయిత 80ఏళ్ల సునీల్‌కుమార్ మిశ్రోకు ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి మీడియాకు తెలిపారు. మిశ్రో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఉత్తర తెలంగాణ తదితర తెలుగు ప్రాంతాల్లో విశ్వప్రభావితమైన వ్యక్తి అని గుర్తుచేశారు. ఈమేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.వి. రమణాచారి సంస్థ ప్రధాన కార్యదర్శి కె.నటరాజ్, ఉపాధ్యక్షుడు డి.రామకోటేశ్వరరావు, సహకార్యదర్శి టి.అరుణ్ కుమార్, సభ్యుడు నారాయణస్వామి తదితరులతో కలిసి కార్యక్రమ ఆహ్వానపత్రికను ఆవిష్కరించి నప్రసంగించారు. 5న గురువారం రాత్రి 6.30గంటల నుండి నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో కృష్ణయ్య సభాధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు.

సహకారానికి దివ్యాంగుల డిసేబుల్డ్ అవేర్‌నెస్ వాక్ : డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త :

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 6 శుక్రవారం ఉదయం దివ్యాంగుల అవగాహన నడక (డిసేబుల్డ్ అవేర్‌నెస్ వాక్) కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను రెడ్‌హిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో డా. కె.వి.రమణాచారి వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర రావు, కె.సుబ్బారావు, పి.శ్రీనివాస్, కార్తీక్, శ్రీనివాస్‌లతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ అవగాహన నడక నెక్లెస్‌రోడ్డు ఇందిరాగాంధీ విగ్రహం నుండి పీపుల్స్ ప్లాజా వరకు వికలాంగుల హక్కుల వేదిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దివ్యాంగులపట్ల జాలి, దయ, సానుభూతి కాకుండా తాము అందరిలా మనుషులమని గుర్తించి తగిన సహకారం సమర్థత చేయూత అందించాలని కోరుతూ 12వ సారి ఏర్పరచిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ వల్ల దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం, మనోధైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తోడ్పతున్న సంస్థలను అభినందిస్తూ అవగాహన నడక ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి దివ్యాంగులపట్ల ఎంతో అభిమానంతో ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దివ్యాంగుల అవగాహన నడక విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ మనసున్న మనుష్యుల్లారా మాతో కలిసి కాసేపు నడవండి, ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల చట్టాలను తు.చ తప్పకుండా అమలుచేయాలని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అన్ని విషయాల్లో పూర్తి సహకారం అందించాలని కోరుతూ రాష్ట్రంలో 12వసారి ఏర్పాటు చేసిన డిసేబుల్డ్ అవేర్‌నెస్ వాక్‌లో కలిసి అడుగులువేసి వికలాంగుల జీవితానికి చేయూతనిచ్చేందుకు కలసిరండని పిలుపునిచ్చారు.

దివ్యాంగుల అవగాహన నడక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కె.వి.రమణాచారి, కొల్లినాగేశ్వరరావు, సుబ్బారావు తదితర అతిథులు

ప్రజా పరిపాలననా...ఫ్యాక్షనిస్టుల పాలననా..?

-హామీలు ప్రశ్నిస్తే మాపై అక్రమ కేసులా
-సిఎం సోదరులపై కేసు నమోదు చేశారా
-కేసులకు బెదరం..ఉద్యమంలో అనేక చూశాం
-ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, క్రిష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, చిత్రంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే మాధవరం క్రిష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

దుండిగల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: ఉద్యమంలో అనేక చూశాం..కేసులకు ఎనాడు భయపడింది లేదు..కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టిన ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తాం..ప్రజాగొంతులకై ప్రభుత్వాన్ని నిలదీస్తామని భారాస ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుపై కేసులు నమోదు చేయడం ఖండిస్తూ బుధవారం గండిమైసమ్మలోని భారాస మేడ్చల్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యేలు వివేకానంద్, క్రిష్ణారావు, మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపరిపాలన నడుస్తుందా..ఫ్యాక్షనిస్టుల పాలన నడుస్తుందా అని ప్రశ్నించారు. చక్రధర్‌గౌడ్ అనే ఒక చీటర్ ఫిర్యాదు చేస్తే ఎటువంటి ఆధారాలు లేకుండా మాజీమంత్రి హరీష్‌రావుపై కేసులు నమోదు చేయడం సరికాదు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు అవతలి వ్యక్తి ఎవరు..ఆయన విశ్వసనీయత ఎమిటని పోలీసులు ఆలోచించాలి. కోర్టు ఆదేశాలు ఇవ్వకుండానే, ముఖ్యమంత్రి ఆదేశాలతోనే మాజీమంత్రిపై కేసులు నమోదు చేశారు. బూటకపు హామిలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజల తరపున నిలదీస్తే అక్రమంగా కేసులు పెడుతారా అని మండిపడ్డారు. మేము ఫిర్యాదలు చేశాము పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేయడం లేదు. కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులపై బుల్డోజర్లు ఎక్కిస్తామని పేర్కొన్న ముఖ్యమంత్రిపై, లగచర్లలో గిరిజనులను ఇబ్బందులకు గురిచేసిన ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డిలపై పోలీసులు ఎందుకు కేసులు పెట్టలేదు. కొడంగల్ నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తన చావుకు ముఖ్యమంత్రి, ఆయన సోదరులే కారణం అని నోట్ రాసిపెట్టి ఆత్మహత్య చేసుకుంటే ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్‌లు నమోదు కాలేదన్నారు. మేము కేసులు పెడుతాం నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థ ఏకపక్షంగా వ్యవహరించకూడదని పేర్కొన్నారు. కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతూ అక్రంగా కేసులు పడితే ఎంతమాత్రం భయపడపడేది లేదని, ఉద్యమ సమయంలో భారసను అణగదొక్కాలని చూసిన మహామహులే కాలగర్భంలో కలిసిపోయిన విషయం గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. వెంటనే మాజీమంత్రి హరీష్‌రావుపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అబద్దాలతో అధికారంలోకి వచ్చి ...హామీలు మరిచి...

తెలంగాణ ప్రజానీకానికి బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందన్నారు. 420అబద్దపు హామీలు, ఆరు గ్యారెంటీలను 100రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిందన్నారు. రైతురుణమాఫీ. రైతుబంధు, వృద్దాప్య, వికలాంగులు, మహిళల ఫించన్లు, గర్భిణి స్త్రీలకు పోషకాహార కిట్లు, నిరుద్యోగులకు భృతి, 2లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు ఇవ్వడం లేదని మాజీమంత్రి హరీష్‌రావు ప్రశ్నిస్తే..సమాధానం చేప్పే ధైర్యం లేక అక్రమ కేసులు పెడుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. గత 10 ఏళ్ళు ఉద్యమ సారథి కెసిఆర్ నాయత్వంలో గణనీయంగా అబివృద్ధిని చూసిన యావత్ తెలంగాణ ప్రజానీకం నేడు చతికిల పడిన ప్రభుత్వాన్ని చూస్తున్నారని, త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కళాత్మకదృష్టితో చూస్తే బొమ్మబొమ్మకో కథ : బి.ఎస్.రాములు

రవీంద్రభారతి, డిసెంబరు 4 ప్రభాతవార్త : మనం కళాత్మక దృష్టితో చూడాలేకానీ ప్రతీ బొమ్మబొమ్మలోనూ ఒక కథ కనిపిస్తుందని తెలంగాణ బిసి కమిషన్ మాజీ అధ్యక్షుడు, రచయిత బి.ఎస్.రాములు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, పికాసో ద స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారిణి ఉమేశ్వరి దీప బహదూర్, మారిషస్ రవీంద్రభారతి కారిడార్‌లో ఏర్పాటు చేసిన చిత్రకళాప్రదర్శనను రాములు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ గౌరీశంకర్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎం.వి.రమణారెడ్డి, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, ప్రొఫెసర్ మహేష్, పికాసో సంస్థ ఫౌండర్ వ్యవస్థాపకుడు బైరు రమేష్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించి కాన్వాయ్ మీద కుంచె పెడితే వేలభావాలను పలికించవచ్చని చిత్రకళాకారిణి అద్భుతంగా నిరూపించారని కొనియాడారు. కళాకారులు రంగురంగుల చిత్రాలతో తమదైన శైలిలో అద్భుతాలు సృష్టించవచ్చునని వేసి చూపించారని చిత్రకారిణి ఉమేశ్వరిని ప్రశంసించారు. ఈ చిత్రకళాప్రదర్శన ఔత్సాహికుల సందర్శనార్థం 7వ తేదీ శనివారం వరకు ఉదయం 11 నుండి రాత్రి 7గంటల వరకు తెరచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

జ్యోతిప్రకాసనంచేసి చిత్రకళాప్రదర్శనను ప్రారంభిస్తున్న రాములు, గౌరీశంకర్, ఉమేశ్వరి, దైవజ్ఞశర్మ, బైరురమేష్ తదితర అతిథులు

ఉప్పల్‌లో పుట్టగొడుగుల్లా నకిలీ డాక్టర్లు

ఉప్పల్, డిసెంబరు 4 ప్రభాతవార్త : ఉప్పల్‌లో అనుమతి లేకుండా వైద్యం చేస్తున్న ఒక నకిలీ వైద్యుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పట్టుకు న్నారు. తెలంగాణ వైద్య మండలి పబ్లిక్ రిలేషన్స్ కమిటి ఛైర్మన్ డా. నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ బీరప్పగడ్డలోని అంజలి క్లినిక్ నిర్వహి స్తున్న నకిలీ వైద్యుడు బానోతు శ్రీనును పట్టుకున్నారు. అతని క్లినిక్‌లో తనిఖీలు నిర్వహించి అనుమతి లేకుండా పెద్ద ఎత్తున అల్లోపతి మందులు నిల్వ చేసుకున్నట్లు గుర్తించారు. కౌన్సిల్ అధికారులు వెంటనే డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకుని నకిలీ వైద్యుడిని అదుపులోకి తీసుకున్నారు. మల్కాజిగిరి డ్రగ్ ఇన్స్పెక్టర్లు బి. లక్ష్మినారాయణ, బి.ప్రవీణ్,పి.అంబేద్కర్ తదితరులు శ్రీనగర్ కాలనీలోని క్లినిక్‌లో యాంటిబయాటిక్స్ టాబ్లెట్లు, ఇంజెక్షన్లు కలిగిన 17 రకాల మందులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బానోతు శ్రీను పిఎంపి ఆధీ నం నుంచి స్టెరాయిడ్స్, యాంటి పంగల్, పెయిన్ కిల్లర్స్ తదితర మం దులు డ్రగ్ లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచినట్లు తెలిపారు. వీటి విలువ రూ.20వేల వరకు ఉంటుందని, ఎల్‌బినగర్ కోర్టులో కేసు వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలి

-ఉమామహేశ్వరి రెడ్డి

అత్తాపూర్ డిసెంబరు4,ప్రభాతవార్త : రాష్ట్రంలోని దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని జనహిత వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ,బిజెపి మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో అన్యాక్రాంతం అవుతున్న దేవాదాయ భూములను రక్షించాలని శ్రీ దుర్గామాత ఆలయ సేవాసమితి రాష్ట్రీయ వానర సేన ఆధ్వర్యంలో దేవాలయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఫ్లప్ కార్డులు ప్రదదర్శిస్తూ ధర్నా నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ శాఖ అధీనంలో ఉన్న దేవాలయాల భూముల వివరాలను సేకరించి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వరి రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో దేవాలయాలకు సంబంధించిన భూములను కొందరూ కబ్జాలు చేస్తున్నారని ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ రాంబాగ్‌లోని శ్రీ సీతారామచంద్రదస్వామి దేవాలయానికి సంబంధించిన 52 ఎకరముల 23 గుంటల భూమి అన్యాక్రాంతం అవుతుందని దినిపైన దేవాదాయ శాఖ మిషనర్ దృష్టి సారించి కాపాడాలని డిమాండ్ చేశారు.లేకుండా ఉద్యమాన్ని మరింత ఉధృత్తం చేస్తామని హెచ్చరించారు.

6న సుబ్రమణ్య స్వామి దేవాలయం ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

అడ్డగుట్ట, డిసెంబరు 4 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాల యం ధర్మకర్తల ప్రమాణా స్వీకారోత్సవం ఈ నెల 6వ తేదీన ఉదయం జరగనున్నట్లు ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మె ల్యే ఎన్.శ్రీగణేష్, దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో ట్రస్ట్ బోర్డు కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, అలయ ఈఓ అరుణ కుమారిలతో పాటు దేవదాయ శాఖ ఉన్నతాధికా రులు, కార్యకర్తలు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో నూతన ధర్మకర్తలు పి.నర్సింగ్‌రావ్, ఎం.రాంమోహన్, కె.పరమేశ్, కె.పద్మజా, పి.బాల్‌రాజ్,పి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. 6వ తేదీన జరిగే ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు,7వ తేదీన శ్రీ సుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవ వేడుకలు బారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు రేపాల తెలిపారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్‌కుమార్

విద్యార్థులు లక్ష్యంవైపు దృష్టిసారించాలి

ఎస్ఐ అరుణ్‌కుమార్

నవాబుపేట డిసెంబర్ 04,(ప్రభాతవార్త) : విద్యార్థి దశ అమూల్యమైనదని దాన్ని భవిష్యత్తుకోసం వాడుకోవాలని ఎస్సై అరుణ్‌కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైం, మత్తు పదార్థాలతో జరిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ ద్వారా లాభంతో పాటు విపరీతమైన నష్టం కూడా ఇమిడిఉన్నదనే విషయాన్ని గుర్తించాలన్నారు. యుక్త వయసులో ఏదిచేసినా సరైందిగా అనిపిస్తుందని ఈ నేపథ్యంలో అవగాహనలోపంతో టెక్నాలజీని తప్పుడు పనులకు వాడుతూ కొందరు యువతను తప్పుడు దారికి మళ్లిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులతో ఆన్‌లైన్‌లో జాగ్రత వహించాలని సూచించారు. సైబర్ క్రైంను సమిష్టిగా రూపుమాపాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా యువత చెడు అలవాట్లకు లోనై బంగారు భవితను పాడుచేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజా, తదితర మత్తు పదార్థాలకు బానిసలై చేజేతుల జీవితాలను నాశనం చేసుకోకూడదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ సురేశ్‌కుమార్, ప్రొబేషనరి ఎస్సైలు మనీష, సూర్యకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్‌కు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

తలకొండపల్లి డిసెంబర్ 4 ,(ప్రభాతవార్త): తలకొండపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం నాడు ఆమనగల్ తరలి వెళ్లారు. ఆమనగల్ పట్టణంలో నూతనంగా ఆమనగల్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తలకొండపల్లి మండలానికి చెందిన ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మిట్టపల్లి అంజయ్య గుప్తా, కేశవరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ఎఎమ్ లు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భ కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ చల్ల వంశీచంద్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణ స్వీకారోత్సవం పూర్తి చేశారు. ఈ కార్య క్రమానికి తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాం, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లు శ్రీనివాస్ మూర్తి, జోగు రమేష్, రాములు, అంజాజీ, దేవేందర్ , అజీమ్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, తో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దశరథ్ నాయక్

కడ్తాల్, డిసెంబర్ 4, (ప్రభాత వార్త): గిరిజన జాతి కోసం అహర్నిశలు పోరాడుతున్న జర్పుల రాఘవ్రష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను లంబాడి హక్కుల పోరాట సమితి గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. షాద్ నగర్ లోని కేకే కన్వెన్షన్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి లంబాడి హక్కుల పోరాట సమితి సమావేశంలో రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంపాల్ నాయక్ చేతుల మీదుగా ఈ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా రాంపాల్ నాయక్ మాట్లాడుతూ జాతి కోసం నిరంతరం శ్రమిస్తున్న దశరథ్ నాయక్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గతంలో గిరిజనులకు అండగా ఉండి పోరాడిన దశరథ్ నాయక్ కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దశరథ్ నాయక్ లాంటి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సంఘంలో పనిచేస్తే రానున్న రోజుల్లో గిరిజన జాతికి చాలా మేలు జరు గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమకు రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ఎల్ హెచ్ పి ఎస్ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తప్పకుండా జాతి మేలుకోసం జాతి ప్రయోజనాలు కాపాడడం కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. రాష్ట్ర గిరిజన సేవా సంఘం నాయకులు డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు శ్రీను, జగన్, శ్రీకాంత్ ,గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి

దౌల్తాబాద్,డిసెంబర్ 04 (ప్రభాతవార్త): గుండెపోటుతో ఓ రైతు మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లవాద్ గ్రామంలో బుధవారంరోజు చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోకఫస్లవాద్ గ్రామానికి చెందిన దామగళ్ల వెంకటప్ప(32) బుధవారం రోజు ఉదయం ఎప్పటిలాగే వ్యవసాయ పొలానికి వెళ్లాడు.గ్రామంలోని వ్యవసాయపొలంలో మృతుడు వెంకటప్ప కంది పంటను కోస్తూ ఉండగా చాతిలో నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పగా హుటాహుటిన మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో కోస్గి ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మృతుడు వెంకటప్పకు ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : డిఎంహెచ్ఓ

ధారూరు,డిసెంబర్ 04, (ప్రభాతవార్త): పీహెచ్‌సీ వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది కృషిచేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగసమందర్ పీహెచ్‌సీని సందర్శించిన ఆయన ఆసుపత్రిలోని రికార్డులు, మందులను, ల్యాబ్ ను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మాధవిలత, ఇతర సిబ్బందితో మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలన్నారు.

పూలే చౌరస్తా అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే శంకర్

అన్ని పార్టీలకు సమగ్ర బాధ్యత
పూలే చౌరస్తా విస్తరణకు అఖిలపక్ష సమీక్ష
రూ.18కోట్లతో రహదారి విస్తరణ

కొత్తూర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కొత్తూర్ పురపాలక కేంద్రంలో పూలే చౌరస్తా విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. బుధవారం కొత్తూర్ పురపాలికలో రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఆయన స్థానిక ఇంజనీర్‌తో చర్చించి పనుల పురోగతిపై సమీక్షించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కల్వర్టులను మరింత వెడల్పు చేసి ఎత్తు పెంచాలని సూచించారు. రహదారి మధ్యలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలు, స్తంభాలను తొలగించేందుకు త్వరలో అధికారులతో మాట్లాడతానని తెలిపారు. రహదారి విస్తరణకు సుమారు రూ. 18కోట్లు ఖర్చు అవుతుందని గుర్తు చేశారు.

పూలే చౌరస్తా అని పార్టీలకు సమగ్ర బాధ్యత

పూలే చౌరస్తా అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే శంకర్ కొంత అసహనం వ్యక్తం చేశారు. చౌరస్తా విస్తరణ, సుందరీకరణ వల్ల కొత్తూర్ నగరానికి కొత్త అందం తెలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమం విజయవంతం కావాలంటే స్థానిక నాయకులు, అన్ని పార్టీల నేతలు కలిసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పూలే విగ్రహాన్ని అందరికి ఆమోదయోగ్యమైన స్థలంలో పున:స్థాపించేందుకు చర్చలు జరిపి, అందరూ ఏకాభిప్రాయం కాగలిగేలా చూడాలని తెలిపారు. నాలుగు రహదారులు కలిసే ఈప్రాంతంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే మరిన్ని నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. చౌరస్తా అభివృద్ధిపై అందరూ చొరవ చూపాలని, పట్టింపు లేకపోతే ప్రగతి సాధ్యం కాదన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్‌గౌడ్, మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వేణుగోపాల్‌గౌడ్, మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీ ఇందూరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కరోళ్ల సురేందర్, పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, చిల్కమర్రి నరసింహా, మహేందర్, జగన్‌గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్‌గౌడ్, తేజేశ్వర్, హసన్, మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గ్రామస్థాయి క్రీడాపోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

షాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : సీఎం కప్ 2024 గ్రామస్థాయి క్రీడాపోటీలకు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ఈనెల 7,8న తెలంగాణవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీఎం కప్ 2024 క్రీడాపోటీలు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డి, ఖోఖో, వాలీబాల్, యోగా నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల క్రీడాకారులు హెచ్‌టీటీపీఎస్, సీఎం కప్ 2024 తెలంగాణ.జీవోటీఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం మీ గ్రామంలోని పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి

ఎలుగంటి మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

షాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి సాధ్యమని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎర్రోనిగూడ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైన్నందున బుధవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ హయంలో మంత్రులు, నేతలను ఎన్నిసార్లు కలిసి విన్నవించిన రోడ్డువేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మా గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మధుసూదన్‌రెడ్డి స్పందిస్తూ.... కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు ప్రభాకర్, డి.మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ, ఎస్.జైపాల్‌రెడ్డి, ఎస్.మహేందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, మల్లారెడ్డి, జగదీశ్వర్, ఎం.మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

షాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. బుధవారం నాగర్‌గూడలో వెల్స్పన్ ఫౌండేషన్ షాద్‌నగర్ ఏబీవీ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 110మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పేద ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు.ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వెల్స్పన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, బీసీఐ మేనేజర్ పవన్‌కుమార్, శిరీష, రమేష్, వైద్య సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కండెసాయి



కండెసాయికి పార్టీ కండువ కప్పి పార్టీలో చేర్చుకుంటున్న మంత్రి జూపల్లి

ఆమనగల్లు, డిసెంబర్04, ప్రభాతవార్త: బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కండెసాయి బుధవారం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర టూరిజం, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ మెంబర్, ఏఐసీసీ కార్యదర్శి కార్యదర్శి చల్లావంశీచంద్‌రెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డిల సమక్షంలో కండెసాయికి మంత్రి జూపల్లి పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన పట్ల ఆకర్షితులై, ఆమనగల్లు అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు లోబడి పనిచేస్తానని, పార్టీ బలోపేతమే ధ్యేయంగా కండెసాయి తెలిపారు.

పాత పెన్షన్ అమలు కోసం నిరంతర పోరాటం

కొడంగల్,డిసెంబర్ 4ప్రభాతవార్త సిపిఎస్ అంతం చేసి పాత పెన్షన్ వచ్చేంత వరకు నిరంతరమైన పోరాటం కొనసాగిస్తామని టిజిసిపిఎస్‌ఈయూ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు. తెలంగాణా కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం టీజీసిపిఎస్‌ఈయూ కరపత్రాన్ని బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్‌కుమార్‌తో కలిసి అవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ససిపిఎస్ అంతం చేసి పాత పెన్షన్ విధానం అమలు జరిగే వరకు నిరంతరమైన పోరాటాలు చేయాలని సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని అపకూడదని సూచించారు.

స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యం

ఈషాదక్ జడ్చర్ల ఎక్స్‌ప్రెస్ వేస్ ఔదార్యం
నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం

వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, డిసెంబరు 04 (ప్రభాతవార్త) : ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఈషాదక్ జడ్చర్ల ఎక్స్‌ప్రెస్ వేస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీ వాడ్యాల నరసింహ్మారెడ్డి ప్రశంసించారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ఈషాదక్ జడ్చర్ల ఎక్స్‌ప్రెస్ వేస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు మాజీ ఎంపీటీసీ నరసింహ్మారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి స్వచ్ఛమైన నీరు అందించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యులు కావడం అభినందనీయమని కొనియాడారు. మరిన్ని సేవా కార్యక్రమాలు తమ గ్రామానికి అందించాలని ఆకాంక్షించారు. గ్రామస్థులందరు నీటి శుద్ధి కేంద్రాన్ని వినియోగించుకొని, మెరుగైన ఆరోగ్యం పొందాలన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన ప్రాజెక్టు మేనేజర్, టోల్‌గేట్ మేనేజర్ రాతిరాం, భాను ప్రకాష్, సేఫ్టీ మేనేజర్ జగదీష్, అడ్మిన్ సాయిరాం, నరేష్‌లకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జాంగారి రవి, దేవగిరి కృష్ణ, తుప్పరి శేఖర్, వెంకటేష్, రాజు, శివరాజ్ గౌడ్, కట్ట వెంకటేష్ గౌడ్, రమేష్, వీరాచారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమాన్యుయల్, తదితరులు పాల్గొన్నారు.

నడికుడ రఘునాథ్ యాదవ్ ఔదార్యం

పండ్ల వ్యాపారికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

షాద్‌నగర్, డిసెంబరు 04 (ప్రభాతవార్త) : ఆపదలో ఉన్నవారికి తనవంతు సాయంగా నేనున్నానంటూ వారికి ఆర్థికంగా, మనోధైర్యాన్ని నింపుతూ తోచినంత వరకు ఏదో విధంగా అనునిత్యం సేవ చేస్తూనే ఉంటానని, అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికుడ రఘునాథ్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన పెళ్లి రోజు సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయం ఎదురుగా అరటిపళ్ల వ్యాపారం చేసుకునే జంగయ్య అనే వ్యక్తికి కొత్త పండ్ల బండి కొనుగోలు చేసుకునేందుకు గాను నాలుగు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. పండ్ల బండికి అయ్యే పూర్తి ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నక్క బాల్‌రాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, చీపిరి వెంకటేష్ యాదవ్, అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావంతోనే సమాజంలో సుస్థిర శాంతి

శ్రీ శివానందస్వామి

ఆలయ పూజారిని సన్మానిస్తున్న భజన మండలి సభ్యులు

ఆమనగల్లు, డిసెంబర్04, ప్రభాతవార్త: సమాజ శాంతిస్థాపనకు ప్రతిఒక్కరూ భక్తిభావన అలవర్చుకోవాలని శ్రీరామదూత ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ శివానందస్వామి అన్నారు. సోదరభావం, సన్మార్గం, మానవతా దృక్పథం మనుషుల్లో కల్మషాలను దూరం చేసి దైవానుగ్రహానికి దగ్గర చేస్తుందని ఆయన వివరించారు. శ్రీఅభయాంజనేయ భక్తి మండలి ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన కార్తీక మాస ఆకుపూజల ముగింపు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య అట్టహాసంగా జరిగింది. ఈసంధర్భంగా ఆలయ అర్చకుడు రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ శివానందస్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనాలు వెళ్ళడించారు. విష్ణుసహ్రనామ పఠనం చేశారు. కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయస్వామి భక్త మండలి అధ్యక్షులు వల్లభదాసు నారాయణగౌడ్, కార్యదర్శి దొంతు సత్యనారాయణ, గౌవర అధ్యక్షులు దామోదరాచారి, బుచ్చిరాములు, తల్లోజు జంగయ్య, పాలోజు కృష్ణయ్య, భాస్కర్, దశరథం, నాగభూషణం, మాధవాచారి, బావండ్ల అంజనేయులు, పార్థసారిథి, ముక్కెరి కృష్ణయ్య, లక్ష్మయ్య, చెన్నకేశవులు, ఏలె నిరంజన్,బికుమాండ్ల సుధాకర్, కండె సుమన్, విడియాల ఆనంద్, కండె రాముడు, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధారూర్ నూతన మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ శాంతి

ధారూరు,డిసెంబర్ 04, ప్రభాతవార్త: ధారూర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌గా బుధవారం డాక్టర్ శాంతి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నిషా సింగ్ డిఎంహెచ్ఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో డాక్టర్ శాంతి వచ్చారు.



28,29 మహాసభలు విజయవంతం చేయాలి

తలకొండపల్లి,డిసెంబర్ 4, ప్రభాతవార్త : బుధవారం సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సమావేశమై సిపిఎం పార్టీ జిల్లా మహాసభల, డిసెంబర్, 28,29 మహాసభలను విజయవంతం చేయాలని, గట్టు ఇప్పలపల్లి గ్రామంలో మహాసభలకు సహకరించాలని గ్రామ సిపిఎం పార్టీ ప్రజలను కోరడం జరిగింది ఈ సమా వేశానికి సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కొమ్ము, చెన్నయ్య అధ్యక్షతన సమా వేశం జరిగింది ,ఈ సందర్భంగా కొమ్ము చెన్నయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం జరిగే మహాసభ కు గ్రామంలో ఉన్న పెద్దలు దాతలు సిపిఎం పార్టీ కి సహకరించాలని మహాసభల విజయవంతం చేయడానికి తోసిన సాయం చేయాలని కోరుతూ మాట్లాడడం జరిగింది, మరియు ఈ కార్యక్రమా న్ని ఉద్దేశిస్తూ సిపిఎం పార్టీ నాయకులు దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, అమలు చేయడం లేదని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి ,కొత్త పింఛన్లు అర్హులైన వారికి ఇవ్వాలి, గట్టు ఇప్పలపల్లి లో సింగల్ విండో భవనంలో ఒడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి, గట్టు ఇప్పల పల్లి లో గత కొన్ని రోజుల నుండి నుండి ఎన్నోసార్లు ఈ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి దీనికి ప్రభుత్వం గాని ఎమ్మెల్యే గారు గాని సహకరించి ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే గారిని కోరుచున్నాము, గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలు ,గ్రామపంచాయతీ భవనం, మరియు సైడ్ డ్రైనేజీ కాలువలు, కొత్త సీసీ రోడ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సభ్యులు కావలి సాయిలు, జి .దైవానందం , బండ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



తలకొండపల్లి,డిసెంబర్ 4, ప్రభాతవార్త : సిఎం సహానిధి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన డి ఎలమంద రెడ్డి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 32,000 రూపాయల చెక్కును అందజేసిన గౌరవ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి గారు వారితోపాటు తదితరులు పాల్గొన్నారు

ప్రారంభోత్సవానికి ప్రముఖుల హాజరు

తలకొండపల్లి,డిసెంబర్ 4, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో గురువారం ఉదయం 11:00 గంటలకు రామచంద్రయ్య నూతనంగా నిర్మించిన ఆర్ సి,ఏసి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు,మరియు మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,గోరేటి వెంకన్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజ్,విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు ప్రజా ప్రతినిధి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరు మనవి.

అన్న ప్రసాదం ..పరబ్రహ్మ స్వరూపం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

అయ్యప్ప దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

నందిగామ,డిసెంబర్ 4, ప్రభాతవార్త : అన్న ప్రసాదం ..పరబ్రహ్మ స్వరూపం అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి (నందిగామ డిసెంబర్ 4 ప్రభాతవార్త) నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం నందిగామ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అన్న ప్రసాదం పరబ్రహ్మ స్వరూపమని, అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీ దేపల్లి కుమార్ గౌడ్, జిల్లెల్ల బాల్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, సుక్యా నాయక్, జటావత్ లక్ష్మణ్ నాయక్, నర్సింలు, కృష్ణ, అక్రమ్ ,రాములు ,కృష్ణ గౌడ్, రంజిత్ రెడ్డి, సాకేత్ రెడ్డిలు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

కొడంగల్,డిసెంబర్ 4ప్రభాతవార్త అభివృద్ధి పేరుతో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని,ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు చేడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బుస్స చంద్రయ్య అద్యక్షతన కొడంగల్‌లో నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంట్రాములు హజరై మాట్లాడారు.గతనెల 11న జరిగిన లగచర్ల ఘటన అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అద్వర్యంలో వామపక్ష రాష్ట్ర అగ్రనాయకులు గ్రామాన్ని సందర్శించి రైతు కుటుంబాలను పరామర్శించి వాళ్ళకు వారి కుటుంబాలకు భరోసా కల్పించి,గ్రామాల్లో ఉన్నటువంటి వాస్తవ పరిస్దితులు ఫార్మ కంపెనీకి రైతులు భూములు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిసప్తున్నారని,ఆ భూములు రెండు పంటలు పండే భూములని,2013 భూ సేకరణ చట్టం ప్రకారం రెండు పంటల భూములను సేకరించరాదని,ఇక్కడి పరిస్దితులను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి,సీఎంను ప్రభుత్వాన్ని పునరాలోచించే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు.ఇండస్ట్రీయల్ కారిడార్‌కు గాని ప్రత్యామ్నాయ భూములు చూడాలని రైతుల భూములను తీసుకోవద్దని,సిపిఎం రాష్ట్ర నాయకత్వం ఫలితంగా ఫార్మ భూ సేకరణ నోటిఫికేషన్ రద్దు చేయడం జరిగిందన్నారు.అందుకు సిపిఎం హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.అభివృద్ధికి సిపిఎం అటంకం కాదని అభివృద్ధి పేరుతో పేదల భూములు సన్నకారు చిన్న కారు రైతుల భూములు ప్రభుత్వం తీసుకుంటే ఊరుకునేది లేదని అన్నారు.కొడంగల్‌లో ఉన్న 1154 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూములను వెంటనే స్వాదీనం చేసుకొని అభివృద్ధికి వాడుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్,ఎం. ంఎంటయ్య, కె.శ్రీనివాస్,బుగ్గప్ప,రామకృష్ణ,సుదర్శన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అసోసియేషన్ ఎన్నికలకు నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త పాలకవర్గం ఎంపిక కొరకు ఈ నెల 5 వ తేదీ నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎలక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 22 వ తేదీన జరిగే ఎన్నికలకు గాను ఈ నెల 5,6 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 7 వ తేదీన నామినేషన్ల పరిశీలన, 8 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు ఎన్నికల బరిలో నిలిచిన వారి జాబితాను ప్రకటిస్తారని ఎలక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 22 వ తేదీన ఉదయం 8 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓటింగ్ ఉంటుందని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఎన్నికల కౌంటింగ్ ఫలితం తేలే వరకు ఉంటుందని తెలిపారు. అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారితో పాటు మరో 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేయుట కొరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందాలి

దోమ.డిసెంబర్ 4 ప్రభాతవార్త. పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు.ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు దోమ మండల పరిధిలోని తిమాయపల్లి ఫారెస్టు రేంజ్ కార్యాలయములో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంపై అందరు దృష్టి పెట్టాలని సూచించారు.అడవుల పెంపకం చేపట్టడం కోసం అటవీశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు.అడవుల్లో వివిధ రకాల చెట్లు ఉండుటవలన వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు.అడవుల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అటవిశాఖ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన మొక్కల పెంపకాన్ని పరిశీలించారు.రాఘవేందర్‌రెడ్డి, పరిగి నియోజకవర్గ బిసి నాయకులు లాల్‌కృష్ణ,బంగ్లయాదయ్య,అటవిశాఖ అధికారులు పాల్గొన్నారు..

టీఎస్‌యుటీఎఫ్ మండలశాఖ నూతన కమిటి ఎన్నిక

దోమ.డిసెంబర్ 4 ప్రభాతవార్త. దోమ మండల నూతన టిఎస్‌యుటిఎఫ్ శాఖను బుధవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వాసురాం,ప్రధానకార్యదర్శిగా జంగయ్య,ఉపాధ్యాక్షులుగా మల్లేశం, సునీత, సోషల్‌మీడియా కన్వీనర్‌గా బాలవర్ధన లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భముగ అధ్యక్షులు వాసురాం మాట్లాడుతూ పాఠశాలలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని హామీ

మేడ్చల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త ః గొర్రెల పెంపకం దార్ల గొర్రెలకు పారుడు రోగ నివారణ టీకాలు వేయించాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ కోరారు. మేడ్చల్ మండలంలోని గోసాయిగూడ గ్రామంలో గొర్రెలకు పారుడు రోగ నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గొర్రెలకు పారుడు రోగం రాకుండా గొర్రె పెంపకం దార్లు పీపీఆర్ టీకాలు ఖచ్చితంగా వేయించాలని తెలిపారు. ఈ టీకాల వేయిస్తే దీని ద్వారా గొర్రెలకు పారుడు రోగం రాకుండా అరికట్ట వచ్చని అన్నారు, ఈ కార్యక్రమంలో పశు వైద్యుడు కురుమూర్తి, ఏఎంసీ డైరెక్టర్ రేగు రాజు, నాయకులు శేఖర్ రెడ్డి, యూసుఫ్, సాయి కిరణ్, మరియు గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించేవిధంగా చర్యలు తీసుకోవాలి : జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

పాఠశాలలో విద్యార్థులతో డిఇఓ రేణుకాదేవి,తదితరులు

పూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి పేర్కొన్నారు.బుధవారం పూడూరు మండలం పరిధిలోని కంకల్,సోమన్‌గుర్తి ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి స్పెషల్ క్లాసులగురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనవసతి గురించి అడిగి తెలుసుకుని భోజన సరఫరాలో నాణ్యతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాయిరెడ్డి,ఎస్ఒ మధుసూధన్‌రెడ్డి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుష్ప,ఐఎఫ్ఎల్ హెచ్ఎం లక్ష్మణ్,సిఆర్‌పిలు జంగయ్య,గాలయ్య, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

దుద్యాల,డిసెంబర్ 04, ప్రభాతవార్త: దుద్యాల్ మండలంలోని కుదురుమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో శేరి నర్సింలు చెందిన పొలంలో గడ్డి మేస్తుండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర షాక్ తగిలి ఎద్దు మరణించింది. అప్పు చేసి కొన్న ఎద్దు విద్యుత్ షాక్ తో చనిపోవడంతో రైతు నరసింహులు బోరున విలపించాడు. అప్పు చేసి ఎద్దును కొన్నానని ఎద్దు విలువ సుమారు 60 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకొవాలని పరిహారం వచ్చే విధంగా చూడాలని వేడుకున్నాడు.

వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

తాండూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త: తాండూరులో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మహాపడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిల తనయుడు పట్నం రినీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌ర్సన్ సునీతారెడ్డిలు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి పంచామృత అభిషేకం, కుంకుమార్చన చేశారు. 18మెట్లకు పూజలు నిర్వహించి మహామంగళ హారతి, నైవేద్యం సమర్పించారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు, స్వాములకు అన్నదానం చేశారు. నాయకులు, అభిమానులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

వ్యక్తి రిమాండ్

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 04,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామానికి చెందిన లింగని రాజుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. రాజు చౌదరిగూడ గ్రామానికి చెందిన ఓ మైనర్ అమ్మాయిని తీసుకెళ్లడాని అమ్మాయి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఈ మేరకు రాజును కోర్టులో హాజరు పరచగా నిందుతున్ని రిమాండ్ చేయాలని ఆదేశాలు జారి చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం రాజును రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు

వికారాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్తః లగచర్ల రైతుల బెయిల్ పిటీషన్లను నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానంలో దాఖలు చేసినట్లు బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు తెలిపారు. వికారాబాద్ జిల్లా న్యాయస్థానంలో గతనెల 14న దాఖలు చేసిన లగచర్ల రైతుల బెయిల్ పిటిషన్లను మంగళవారం జిల్లా న్యాయమూర్తి కేసు విచారణ తమ పరిధిలోకి రాదని, ప్రభుత్వ ఆస్తుల ధ్వంస కేసులకు ప్రత్యేక న్యాయస్తానం నాంపల్లి క్రిమినల్ కోర్ట్స్‌లో దాఖలు చేయాలనీ సూచించారు. ఈ విషయమై బుధవారం లగచర్ల రైతుల బెయిల్ పిటిషన్లను జిల్లా న్యాయమూర్తి ఉత్తర్వుల మేరకు నాంపల్లి క్రిమనల్ కోర్టులోని ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో దాఖలు చేసినట్లు బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు శుభప్రద్ పటేల్. రాంచందర్‌రావు. లక్ష్మణ్ తదితరులు పేర్కొన్నారు.

నాంపల్లి ప్రత్యేక కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసి బయటికి వస్తున్న బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు

అవుట్ సోర్సింగ్ సిబ్బందికి న్యాయమూర్తి చేయూత

సిబ్బందికి కుట్టు మిషన్ లకు సంబంధించిన వారంటీ కార్డు అందజేస్తున్న స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ నామాల అశోక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: వికారాబాద్, తాండూర్ కోర్టు లలో స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్నా నామాలఅశోక్ ఆయా కోర్ట్ పరిధిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, స్లిపర్, కుక్ ఇతర సిబ్బందికి తన వంతుగా చేయూత అందించారు. సిబ్బంది మరింత ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఒక్కొక్కరికి ఒక కుట్టు మిషన్ ు అందించేందుకు సంకల్పించారు. కుట్టు మిషన్‌లకు సంబంధించిన వారెంటీ కార్డ్, ఇతర పత్రాలను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తో కలిసి వారికీ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందించారు. ఇందులో భాగంగా న్యాయమూర్తిని జిల్లా ఎస్పీ సన్మానించారు.

సమగ్ర కుటుంబ సర్వే నమోదులో తప్పులు లేకుండా చూడాలి

సర్వే వివరాల నమోదును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

బొంరాస్‌పేట్,డిసెంబర్ 04, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే పూర్తి కావడం జరిగిందని, సర్వే వివరాలను డేటా ఎంట్రీ తప్పులు లేకుండా చేయాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం బొంరాస్‌పేట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కొనసాగుతున్న డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఎన్ని ఎంట్రీ చేశారు, ఇంకా ఎన్ని ఉన్నాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ ని స్పీడప్ చేసి రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు ఆదనపు కలెక్టర్ సుధీర్, ఎంపిడిఓ వెంకన్నగౌడ్, ఏంపిఓ మహేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఎయిడ్స్‌డే కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట జాయింట్ డైరక్టర్ డాక్టర్ పి.ప్రసాద్, పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 4, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్‌డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు నిర్వహించారు. బుధవారం మేడ్చల్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకుని ర్యాలీని నిర్వహించి ఆ తరువాత ఎయిడ్స్,హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ టిజిఎస్ఏసిఎస్ జాయింట్ డైరక్టర్ పి.ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ హెచ్ఐవి రోగులను ఎపుడు కరుణతో చూడాలని, మానసిక ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. గత 14సంవత్సరాలలో హెచ్ఐవి తగ్గుముఖం పట్టటం విజయంగా చెప్పుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని 30ఆర్టీ కేంద్రాలు హెచ్ఐవి బాధితులకు సేవలు అందించటంలో కీలకపాత్రను పోషిస్తున్నాయని వివరించారు. ఆ తరువాత డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి నేతృత్వంలో హెచ్ఐవి, ఎయిడ్స్ సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యాసంస్థల విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఎన్జీవోలకు,వలంటీర్లకు అవార్డులు అందజేశారు.జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు డాక్టర్ శోభారాణి, డాక్టర్ సత్యవతి, జిల్లా అధికారులు డాక్టర్ గీతప్రసాద్, డాక్టర్ సరస్వతి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కౌశిక్, డాక్టర్ వెంకటేష్ నరేశ్, పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

కోడంగల్ రూరల్ డిసెంబరు 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ తక్షణమే 6000 రూపాయలకు పెంచుతూ వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చింతవరకు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. కోడంగల్ లోని మండల తహసిల్దార్ కార్యాలయ సమీపంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోతుర సుధీర్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు. సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు. రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి. చిన్న మోని. మహమ్మద్ షరీఫ్. జక్కుల నారాయణ. మహేష్. శ్రీనివాస్. బాల్ రాజ్. నరసింహ. చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమరణ నిరాహారదీక్షలో వికలాంగులు

ఎల్ హెచ్ పిఎస్ మండల కమిటీ ఎన్నిక

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 04,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల ఎల్‌హెచ్‌పీఎస్ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా రామ్ చరణ్ నాయక్, ఉపా ధ్యక్షులుగా రవీందర్ నాయక్, రమేష్ నాయక్, సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆకాష్ నాయక్, సహాయ కార్యదర్శులుగా రాజు నాయక్; చందు నాయక్, వినోద్ నాయక్, సబావత్ రాజు నాయక్, కోశాధికారిగా మాన్య నాయక్‌లతో పాటు మరి కొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్, గోపాల్, విఠల్, చందు, మోహన్, రాందాస్, రెడ్డి నాయక్, రవి నాయక్, ప్రకాశ్ నాయక్. తదితరలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 04,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రకాశ్ ఉపాధ్యాయుడు ప్లేట్లు పంపిణీ చేశారు. అడ్వకేట్ లక్ష్మణాచారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జగదీశ్వర్, ఉదయ్‌కుమార్, రవి, నర్సింహులు, మాన్య, నరేందర్, వకుళాదేవి, శ్యామల,, రాజయ్య, సంజు, రామస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నర్సరీలను ఏర్పాటు చేయాలి

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 04,(ప్రభాతవార్త): మండలంలో నర్సరీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని ఈసి లక్ష్మారెడ్డి అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర, ముష్టిపల్లిల తదితర గ్రామాల్లో ఉపాధి హామీ ద్వార ఏర్పాటు చేస్తున్న నర్సరీలను ఆయన పరిశీలించారు. మట్టి సేకరించి వీలైనంత త్వరగ పాకెట్లు నింపాలని ఆయన తెలిపారు. అలాగె ప్రతి నర్సరీలో తప్పని సరిగా ప్రైమరి బెడ్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4, ప్రభాత వార్త: విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన నారాయణ ఇంటర్ కళాశాల చైర్మన్‌పై హత్యాయత్నం కేసు పెట్టాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ నారాయణ ఇంటర్ కళాశాలలో తనుష్ నాయక్ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయమై విద్యార్థి సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్ తదితరులు పోలీసులను ఫిర్యాదు చేశారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే కారణమని ఆరోపించారు. కళాశాల ర్యాంకుల కొరకు విద్యార్థిని వేధింపులకు గురిచేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి మృతికి కారణమైన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు టి. హరిష్‌తో పాటు బి. అజయ్ తెలిపారు.

సిఎం సభకు ఆర్టీసి బస్సులో అభ్యర్థుల తరలింపు

సిఎం సభకు వెళ్తున్నబస్సులకు జెండా ఊపి ప్రారంభించిన కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, డిఆర్‌డిఓ సాంబశివరావు,తదితరుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 4, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి గ్రూపు-4లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 511మంది అభ్యర్థులను పెద్దపల్లిలో సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన యువవికాసం కార్యక్రమానికి ఆర్టీసి బస్సులో జిల్లా సంబంధిత అధికారులు తరలించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆ ఆర్టీసి బస్సులకు కలెక్టరేట్ ఏఓ రాంమోహన్, డిఆర్‌డిఓ సాంబశివరావులు జెండా ఊపి ప్రారంభించారు. ప్రజాపాలన-ప్రజావిజయోత్సవాలు-2024 కార్యక్రమంలో భాగంగ పెద్దపల్లిలో సిఎం రేవంత్‌రెడ్డి యువవికాసం సభను ఏర్పాటు చేసినందున మేడ్చల్ జిల్లా నుంచి వారిని 11ఆర్టీసి బస్సులో తరలించారు. అభ్యర్థుల భద్రత దృష్ట్యా ప్రతి బస్సుకు ఒక పోలీస్ కానిస్టేబుల్, ఒక లైజన్ అధికారిని కేటాయించటంతో పాటు బస్సులన్నింటికి ఒక సమన్వయ అధికారిని నియమించటం జరిగింది. వీరికి కొత్తపల్లి వద్ద మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనాల వసతి కూడ ఏర్పాటు చేశారు. అభ్యర్థులు బాధ్యతాయుతంగ అంకితభావంతో పనిచేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిఆర్‌డిఓ సాంబశివరావు సూచించారు. దీనిలో ఆయనతో పాటు కలెక్టరేట్ ఎఓ రాంమోహన్,ఈడి ఎస్సీకార్పోరేషన్ బాబుమోసిస్, డిటిఓ వెంకటేశ్వర్లు, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్, సిఎంలచే ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం

ఏర్పాట్లపై శిల్పారామంలో సి.ఎస్. సమీక్ష

శిల్పారామంలో ఏర్పాటు చేస్తున్న మహిళా శక్తి నైట్ బజార్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎస్ శాంతి కుమారి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 4 ప్రభాతవార్త : ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల చేతుల మీదుగా శిల్పారామంలో దాదాపు 106 షాపులతో ఇందిరా మహిళా శక్తి నైట్ బజార్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో శిల్పారామంలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి నైట్ బజార్‌ను నేడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సందర్శించారు. ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు మార్కెంటింగ్ కల్పించడానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్లను ఏర్పాటు చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం కావడంతో నైట్ బజార్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే స్టాల్‌ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావడంతో వాటిని సీఎస్ పరిశీలించారు. స్టాల్ నిర్వాహకులను, సందర్శకులకు తాగునీరు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. నైట్ బజార్‌లో లైటింగ్ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ నైట్ బజార్‌లో స్వయం శక్తి మహిళా సంఘాలచే తయారు చేయబడిన పిండి వంటకాల స్టాల్స్, హస్తకళలకు చెందిన స్టాల్స్, మహిళలు స్వయంగా తయారు చేసిన పలు ఉత్పత్తులకు చెందిన స్టాల్స్, పలు శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవానికి గవర్నర్, ముఖ్యమంత్రితో పాటు పలువురు ప్రముఖులు, మహిళలు, సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ పర్యటనలో పంచాయతీ రాజ్‌శాఖ కమీషనర్ లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఏర్పాటు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కంబాలపట్టి గురునాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మాంఖాల కరుణాకర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు మరో 16 మంది పాలకవర్గ సభ్యులతో కూడిన జాబితాను ప్రకటించారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

కాంగ్రెస్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్‌పల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త: కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్దపీట వేసి ఆయా రంగాల్లో ప్రోత్సహించడం జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రూ. 1.95 కోట్ల రూపాయల చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా ప్రభుత్వం ఇచ్చే రుణాల ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ౖ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ చంద్రమోళి, పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రకాష్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రాకింగ్ రాకేష్ సుజాత దంపతులకు ఘన సన్మానం

శంకర్‌పల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త: కేశవ్ చంద్ర రమావత్ సినిమా (రేదిళి) హీరో జబర్దస్త్ రాకింగ్ స్టార్ రాకేష్, నటి సుజాత దంపతులను మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ రాజు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూలమాలలతో సత్కరించారు భవిష్య త్తులో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని చిత్రాలను తీయాలని ఆకాంక్షి ంచారు. అనంతరం చైర్మన్ దయాకర్ స్వామి హీరోకు మరకత శివాలయ చిత్రపటాన్ని బహుకరించి మరకత శివాలయానికి ఆహ్వానించారు. మరకత శివాలయానికి తప్పకుండా వస్తానని రాకింగ్ రాకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, రిటైర్డ్ డిసిపి సుంకర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

మొయినాబాద్ రెస్టారెంట్‌లలో కొరవడిన పరిశుభ్రత

పల్లేగార్ రెస్టారెంట్‌లో మటన్ బిర్యానీలో బొద్దింకలు, ప్రశ్నిస్తే యాజమాన్య నిర్లక్ష్యం సమాధానం, జాడలేని ఫుడ్‌సేఎంఅధికారులు..మచ్చుకైనాలేనితనిఖీలు

పల్లేగార్ కుస్ట్రిన్ రెస్టారెంట్‌లోని మట్టన్ బిర్యానిలో బోద్ధింకలు

మొయినాబాద్, డిసెంబర్ 04, ప్రభాతవార్త : రెస్టారెంట్‌ల పేర్లతో అందమైన ఆహార ఫోటలతో రంగు,రంగుల బొమ్మలతో కష్టమర్ల నోరూరించే రెస్టారెంట్‌లలో తింటే చావునుకొనితెచ్చుకున్నట్లేనని భోజన ప్రియులు ఆందోళన చెందుతున్నారు. మొయినాబాద్ మండలంలోని ఉన్నటువంటి ఏ ఒక్క రెస్టారెంట్‌లు, హోటళ్లలో ఆహారభద్రతను ఉల్లంఘిస్తు పరిశుభ్రతలో హోటల్ యజమానుల ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు, బుదవారం మండలంలోని హిమాయత్‌నగర్ రెవెన్యూ ఎన్కేపల్లి చౌరస్తాలో ఉన్నటువంటి పల్లేగార్ కుస్ట్రిన్ రెస్టారెంట్‌లో సాయంత్రం 6:30 గంటల సమయంలో ఆకలిగా ఉందంటు చిల్కూర్ గ్రామానికి చెందిన వ్యక్తులు పల్లేగార్ రెస్టారెం ట్‌లో మటన్ బిర్యానీని ఆర్డర్ చేశారు, రెస్టారెంట్ బాయ్ వడ్డిస్తుండగా బిర్యానిలో బొద్ధింకలు ఉన్నాయి, అదిచూసి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా రెస్టారెంట్ ఓనర్‌లేడు అంటు సమాధానం చెప్పు పట్టించుకొకుండా బిర్యాని ఆర్డర్ చేసిన వ్యక్తులు మాట్లాడుతుండగా అక్కడ నుండి వెల్లిపోయారు, యాజమాని అందుబాటులో ఉండకుండా పనివారి మీద వదిలితే ఇలాంటి, బొద్ధింకలు, రావడం వంటి సంఘటనలు మామూల యిపోయాయి. గత నెల రోజుల క్రితం ఇదే హోటల్ పక్కన ఉన్న రెస్టారెంట్‌లో ఈగలు, రావడం, అదే గ్రామ రెవెన్యూలో ఉన్న రెస్టారె ంట్‌లో కూడ గతంలో బొద్దింకలు, ఈగలు, బిర్యానీలో మటన్, ముక్కలు సరిగ్గా ఉడకకపోవడం లాంటివి ఎన్నో జరిగాయి, ఎలాంటి ఆహారభద్రత నియమాలను పాటించకున్నా ఏ అధికారి తనిఖీలు చేస్తున్నట్లుగాని, గతంలో చేశారని దాఖాలాలు లేవు, ఇలాంటి రెస్టారెంట్ యాజమాన్యల నిర్లక్ష్యనికి అడ్డుకట్టవేయడానికి సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారులు మాత్రం అదృశ్య వ్యక్తులుగా ఉన్నారని ఏ నాడు కనిపించరని స్దానికులు ఆరోపిస్తున్నారు, అసలు ఈ హోటల్‌కు అనుమతులు ఉన్నాయా, అధికారులు రెస్టారెంట్‌లకు అనుమతులు ఎలా ఇస్తున్నారని కొత్త కొత్త పేర్లతో అందమైన అద్దాలతో ఆకర్షనీయంగా హోటళ్లను జీవో 111కు వ్యతిరేకంగా నిర్మిస్తుంటే సంబంధిత అదికారులు, ఎందుకు మౌనంగా ఉంటున్నారో తెలియడంలేదంటున్నారు నెల నెల, హోటల్ యజమానులు సంబంధిత అధికారులకు ముందస్తుగానే ముడు పులు ముడుతున్నారేమో, అంటున్నారు. హిమాయత్‌నగర్ కార్యదర్శి ఏంచేస్తున్నట్లని ప్రశ్నిస్తున్నారు. స్దానిక ప్రజలు మాత్రం ఒక్క పల్లేగార్ హోటల్ మాత్రమే కాదని, మండలంలోని చౌరస్తాలలో ఉన్న ప్రతి రెస్టారెం ట్‌లలో ఇలాంటి పరిస్దితులు ఉన్నాయని ప్రశిస్తే యజమాను ఉండరు, సిబ్బంది మాకు సంబందం లేదంటు వ్యవహరిస్తారని గత్యంతరం లేక అపరిశుభ్రత భోజనాలతో సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఫుడ్‌సేఫ్టీ అధికారులపై సంబంధిత గ్రామాల పంచాయితీ అధికారుల పై చర్యలు తీసుకొవాలని స్దానికులు డిమాండ్ చేస్తున్నారు, వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తిసుకొకపోతే స్దానికులము పై అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు,

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో షాద్‌నగర్ మార్క్

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 8695 ఓట్లతో గెలుపు
అసెంబ్లీ అధ్యక్షుడిగా పులిమామిడి రాజేష్ గౌడ్ 4710 ఓట్లతో గెలుపు
షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడిగా సాయి వంశీ 747 ఓట్లతో గెలుపు

షాద్‌నగర్, డిసెంబరు 04 (ప్రభాతవార్త) : యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా షాద్‌నగర్‌కు చెందిన యువ నేతలు తమ సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో ప్రధాన కార్యదర్శిగా కాంగ్రెస్ యువ నేత అందె మోహన్ 8695 ఓట్లతో మరోసారి గెలుపొందారు. షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షుడిగా పులిమామిడి రాజేష్ గౌడ్ 4710 ఓట్లతో గెలుపొందారు. పట్టణ అధ్యక్షుడిగా సాయి వంశీ 747 ఓట్లతో గెలుపొందారు.

బూత్‌స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన అందెమోహన్ ఇంతింతై వటుడింతై అన్న చందంగా రాష్ట్రస్థాయిలో తన పట్టును సాధించుకున్నారు. షాద్‌నగర్ పట్టణంలో బూత్ స్థాయి అధ్యక్షుడిగా సేవలందించిన అందె మోహన్ పట్టణ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శిగా, ఆ తర్వాత ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఇప్పుడు మరోసారి ప్రధాన కార్యదర్శిగా భారీ స్థాయిలో గెలుపొందారు.ఇక పులిమామిడి రాజేష్ గౌడ్, సాయి వంశీలు కూడా అందె మోహన్ అనుచరులుగా పేరుపొందారు.

అందె మోహన్, పులిమామిడి రాజేష్ గౌడ్, సాయి వంశీ